

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 16- 04 - 2025

4 పేజీలు




# ప్రజల ఆలోచనలకు దర్పణం పట్టేలా కేబినెట్ నిర్ణయాలు

- ఎవరికీ అన్యాయం జరగకుండా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు
- అధికారపక్షంపై దుష్ప్రచారాలు చేయాలన్న ప్రతిపక్షం ఆటలు ఇక సాగవు
- కులాలు, మతాలు, వర్గాలుగా ప్రజలను విడదీసి రెచ్చగొట్టడం ప్రతిపక్షానికి సరికాదు
- కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ ఏప్రిల్ 15 మనం బ్యూరో ఎవరికీ అన్యాయం జరగకుండా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాలను సమానంగా చూడాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం కేబినెట్ సమావేశం అనంతరం వెలగపూడి సెక్రటేరియట్ లోని పబ్లిసిటీ సెల్ లో రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామిలతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా దామాషా పద్ధతిలో ఎవరెవరికి ఏ రకమైన ప్రయోజనాలు కల్పించాలన్న ఆలోచనకు రూపమే కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం అన్నారు. గడిచిన ఐదేళ్లలో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గతంలో నియంతృత్వం, కక్షసాధింపు తప్ప మరే ఆలోచన చేయని గత ప్రభుత్వానికి , అందరికీ మంచి చేయాలన్న ఆలోచన, అందరినీ సమాన భాగస్వామ్యులను చేస్తూ ప్రజాస్వామిక విధానంలో పరిపాలన చేస్తున్న నేటి ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా కేబినెట్ సమావేశాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఎలా అమలు చేస్తుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుపుతుందన్నారు. తద్వారా ప్రజల ఆలోచనలకు దర్పణం పట్టే అవకాశం ఉందన్నారు. అంతేగాక ప్రజలకు అవసరమైన అంశాలను ప్రధానంగా చర్చించి రూపకల్పన చేసేందుకు కేబినెట్ సమావేశాలు దోహదపడుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సహచరులతో చర్చించి ప్రజాస్వామిక విధానంలో రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా ప్రజలు ప్రతి ఒక్కరూ తెలుసుకుంటున్నారని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలకు నీళ్లొదిలేసి నాలుగు గోడల మధ్య నిర్ణయించుకున్న పరిస్థితులకు భిన్నంగా నేడు ప్రజల ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ఏ రకమైన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చన్న విధానంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చూపిస్తున్న చొరవ రాష్ట్రానికి శుభసూచకమని ప్రతి ఒక్కరూ భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలన్న ఆలోచనతో, అవకాశాలు లభించక వెనకబడిపోతున్న వర్గాలకు సరైన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో వారిని సమున్నత స్థానంలో నిలబెట్టేందుకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా తెలిపారు. పర్యాటకం, పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం, నాణ్యమైన ఎరువుల సరఫరా, ప్రకృతి వ్యవసాయం పెంపొందించడం తదితర అంశాలతో ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు అనవసరమైన అంశాలను భూతద్దంలో చూపించి, దుష్ప్రచారాలు చేస్తూ రాద్ధాంతం చేస్తోందన్నారు. ఇది ఎంతమాత్రం సరికాదని హెచ్చరించారు. మనుషులను కులాలు, మతాలు, వర్గాలుగా విడదీసి ఏదో రకంగా ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోయడం విపక్షానికి పరిపాటిగా మారిందన్నారు. మూడు ప్రధాన పార్టీల సమన్వయంతో నడిచే ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం తగదన్నారు. అన్ని కులాలు, మతాలను సమానంగా చూసే ప్రభుత్వమిది అన్నారు. అధికారపక్షంపై విపక్షం ఎంత బురదజల్లాలనుకున్నా ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతిపక్ష నాయకులు తలక్రిందులుగా తపస్సు చేసినా, లేని విషయం ఉన్నట్లుగా చిత్రీకరించినా, సూటిపోటి మాటలతో బురద జల్లినా, ప్రజలను భ్రమింపజేయాలని చూసినా ఇకపై వారి ఆటలు సాగవని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు.

# ఘాట్ రోడ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు

**అమ్మవారి సన్నిధిలో చక్రం తిప్పుతున్న హరిలోరంగ హరి...**





విజయవాడ ఏప్రిల్ 15 (మనం ప్రతినిధి)దుర్గగుడిలో ఏదైనా సంఘటన జరిగితేనే స్పందిస్తారనే విధంగా ఇక్కడున్న అధికారులు వ్యవహరిస్తున్నారు.

మంగళవారం ఘాట్ రోడ్లో బంగారం చోరీకి గురైందని ఫిర్యాదు పై సీసీ కెమెరాలు లేకపోవడంతో ఆ ప్రాంతంలో అప్పటికప్పుడు సీసీ కెమెరాలను సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగింది. సాక్షాత్తు కమిషనర్ హోదాలో ఈవో సీటు లొ కూర్చున్న వారికే తలనొప్పులు తీసుకువచ్చే విధంగా పాతుకుపోయిన ఈవో పెషి లొ సిబ్బంది, కొంతమంది అధికారులు పక్క దారి పట్టిస్తూ విమర్శలు ఎదుర్కొనే విధంగా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అమ్మవారి సన్నిధిలో ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారు కొంతమందికి గత కొన్నాళ్లు గా జీతాలు చెల్లించడం లేదని విషయం ఈవో రామచంద్ర మోహన్ కు తెలుసా అనే విషయాలు సైతం ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. కీలకమైన పరిపాలన విభాగంలో ఎవ్వరెవరు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు అందుకు సంబంధించిన సమగ్ర సమాచారం శాశ్వత ఉద్యోగులు తాత్కాలిక ఉద్యోగులు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఇతర అన్ని విభాగాలు పనిచేసే ఉద్యోగాల సమాచారం ఈ సమయానికి ఇప్పుడు పరిపాలన విభాగంలో ఉందా? అనే విషయం ఆరా తీయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కమిషనర్ హోదాలో ఉన్న ఈవో కు ఆలయ ఉద్యోగులు గుర్తు చేస్తున్నారు. గతంలో చోటు చేసుకుంటున్న సంఘటన దృష్ట్యా ప్రక్షాళన చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేద్దామని కమిషనర్ హోదాలో ఉన్న ఈవో రామచంద్ర తపిస్తున్నారు. అయితే ఆయనకు సహకరిస్తున్నట్టుగా ఉంటూనే కొంతమంది ఆయనను పక్కదారి పట్టిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అమ్మవారి సన్నిధిలో గత ఈవోలను సైతం ఈవోలుకు అత్యంత సన్నిహితంగా ఉండే ఈవో పేషీ లోని సిబ్బంది పక్కదారి పట్టించి చివరకు వారు విమర్శలు పాలయ్యే విధంగా చేసిన ఘటనలు ఉన్నప్పటికీ అదే సిబ్బందిని నేటికీ కొనసాగిస్తున్న తీరు పై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అసలు పారిశుధ్య విభాగం లో ఎంత మంది పనిచేస్తున్నారు, ఆ సిబ్బంది ఎన్ని గంటలు పని చేస్తున్నారు ఆ సిబ్బంది పర్యవేక్షణ పూర్తిస్థాయిలో ఆ సిబ్బందిపై పర్యవేక్షణ కొండమీద అంతా తనదే అని గతంలో సజ్జల రామకృష్ణారెడ్డి పేరు చెప్పుకొని తన ఎదురులేదని చెప్పుకున్న ఆ కాంట్రాక్టర్ ఇప్పటికీ దేవస్థానంలో తన మనుషుల్ని తనకు కావాల్సిన చోట వేయించుకుంటున్నారంటే పాలన ఏ విధంగా ఉంది.. కమిషనర్ హోదాలో ఉన్న ఈవో ఈ అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించాలని ఉద్యోగులు మనవి చేస్తూనే ఉన్నారు.

**అప్పుడేమో తాడేపల్లి సజ్జల ఆఫీస్ పేరు చెప్పి**

ఆ కార్యాలయం నుంచి ఫోన్లు చేయించుకుని ఇప్పుడేమో మంగళగిరి కార్యాలయం అదే వ్యక్తి అదే కాంట్రాక్టర్ ఇప్పటికీ పారిశుధ్యమంతా ఆయన చేతుల్లోనే... ఇలా ఎంతమంది వీరి ట్రాప్ లో పడితే గతంలో పాలకులు ఏ విధంగా అయితే ఆరోపణలు ఎదుర్కొన్నారు ఇప్పుడు ఉన్న పాలకులు ఇటువంటి కాంట్రాక్టర్ను ఏ విధంగా సమర్థిస్తారో..

**ప్రక్షాళన చేయడంలో**

దిట్టగా పేరు గాంచిన రామచంద్ర ఈ అంశాలపై సమగ్ర పూర్తి వివరాలు సేకరించుకుని అమ్మవారి భక్తులకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు వసతులు కల్పిస్తారని అమ్మవారి భక్తులు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా ఇటువంటి సంఘటనన్నిటిని బేరీజు వేయించుకుని దుర్గగుడిని ప్రక్షాళన చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

# ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకుని ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోండి



**స్టాక్ యార్డ్‌ల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు సిద్ధం చేయాలి..**

**ఇసుక సరఫరాలో అలసత్వం వహించే ఏజెన్సీలను బ్లాక్ లిస్ట్‌లో పెడతాం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ ఏప్రిల్ 15 మనం ప్రతినిధి ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ఉన్న ఇసుక స్టాక్ యార్డ్‌లలో 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను సిద్ధం చేసి, ఇసుక కొరతకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలో ఇసుక సరఫరా నిల్వలపై మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆయన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తూ ప్రజలకు అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతి రాజధాని పనులు వేగవంతం కావడంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజలు నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రానున్న వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా స్టాక్ యార్డుల్లో 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలను సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలోని ఆలూరుపాడు, ఏటూరు, కంచెల్ల, కీసర, ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న స్టాక్ యార్డుల్లో నిర్దేశించిన ఇసుక నిల్వలను ఉంచేలా అధికారులు ఇసుక సరఫరా ఏజెన్సీలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న మే 31వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో ఇసుక నిల్వలు ఉంచాలన్నారు. ఇందుకు గాను ప్రతి రోజు 200లకు పైగా లారీలు ఇసుకను స్టాక్ పాయింట్‌లకు సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఆలూరుపాడు స్టాక్ పాయింట్ వద్ద 50 వేల మెట్రిక్ టన్నులు నిల్వలకు గాను ప్రతి రోజు 15 లారీలు, ఏటూరు స్టాక్ పాయింట్ వద్ద 30 వేల మెట్రిక్ టన్నులు నిల్వలకు గాను ప్రతి రోజు 10 లారీలు, కంచెల్ల స్టాక్ పాయింట్ వద్ద 70 వేల మెట్రిక్ టన్నుల నిల్వలకు గాను ప్రతి రోజు 20 లారీలు, కీసర స్టాక్ పాయింట్ వద్ద 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వలకు గాను ప్రతి రోజు 80 లారీలు, ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ స్టాక్ పాయింట్ వద్ద 4 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వలకు గాను ప్రతి రోజు 90 లారీలు ఇసుకను సరఫరా చేసేలా కేటాయించిన ఏజెన్సీలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. స్టాక్ పాయింట్ వద్ద ఇసుక నిల్వలను పర్యవేక్షక అధికారులైన సంబంధిత తహశీల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షించి నివేదిక సమర్పించాలన్నారు. ఇసుక సరఫరాను సమన్వయం చేసేందుకు అవసరమైతే అదనపు టెక్నికల్ అసిస్టెంట్లను నియమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రావిరాల, మల్కాపురం, ఏటూరు, మున్నలూరు, సైదాపురం, గని ఆత్కూరు, దాములూరు ప్రాంతాలలో మరో 7 ఇసుక రీచ్‌లను గుర్తించడం జరిగిందని ఆయా రీచ్‌లలో ఇసుకను సేకరించేలా పర్యావరణ అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపాలని మైనింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. స్టాక్ యార్డ్‌లలో ఇసుక సరఫరా, నిల్వలకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు ప్రదర్శించడంతో పాటు ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్లలో ఎటువంటి అనధికార కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదన్నారు. ఇటీవల కురిసిన అధిక వర్షం కారణంగా జగ్గయ్యపేట ప్రాంతంలో రైతుల భూములలో వరద నీరు ప్రవేశించడం వలన ఇసుక మేటలు వేయడం జరిగిందని, ఇసుక మేటలను తొలగించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదికను సమర్పించాలని నందిగామ రెవెన్యూ అధికారి యం. బాలకృష్ణను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.



సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వీరస్వామి, ఆర్ఐ కె.శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కె. ఖ్యాతి, ఎం.బాబురావులు, నందిగామ ఆర్‌డివో కె.బాలకృష్ణ, వత్సవాయి, చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం తహశీల్దార్లు పాల్గొన్నారు.

# మెడివ్యాలి హాస్పటల్ పేదలకు సేవలందించాలి

**వైద్యఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్**





హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 15 మనం న్యూస్‌గ్రామీణ ప్రాంతాల్లో, పేద ప్రజలకు అందుబాటులో మెడివాలీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేయటం అభినందించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ బైపాస్ రోడ్ సమీపంలో నూతనంగా నిర్మించిన మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఊరిపై మమకారంతో అన్ని సౌకర్యాలతో అధునాతనమైన మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించిన పంచకర్ల కుటుంబ సభ్యులు పంచకర్ల వరప్రసాద్, పంచకర్ల రమేష్ చక్రవర్తి , పోలిశెట్టి శ్రీనివాస్,కోయ శ్యామ్ ప్రసాద్, పంచకర్ల కరుణాకరరావు, దోడ్ల కృష్ణ మోహన్ ,డాక్టర్ దొడ్ల సుధ, డాక్టర్ బండి గోపాలరావు తదితరులను మంత్రి అభినందించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామీణ ప్రాంతంలో నిర్మించిన ఈ హాస్పటల్ త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని దైర్యం చేసి హాస్పటల్ కట్టటం అభినందించదగ్గ విషయమని అన్నారు. ముందుగా వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ దుట్టా రామచంద్రరావు, జిల్లా పోలీస్ సూపర్డెంట్ రెడ్డి గంగాధర్ ఐ.పి.ఎస్,వివిధ గ్రామాలనుండి వచ్చిన అభిమానులు కుటుంబ సభ్యులు, బి జె పీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక

**- సమగ్ర సమాచారం ఆధారంగా రూపకల్పనకు కసరత్తు**

**- కీలక ప్రక్రియలో జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి అధికారుల పాత్ర కీలకం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ ఏప్రిల్ 15 మనం ప్రతినిధి జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తించిన ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయడం జరుగుతోందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాల నుంచి సమాచారాన్ని సేకరించడంలో జిల్లాస్థాయి అధికారులు.. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బంగారు కుటుంబాలు-మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఎల్‌డీవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీ-4 విధానం అమల్లో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల సమగ్రాభివృద్ధికి మార్గదర్శులతో అనుసంధానం చేయాల్సిన అవసరముందని, ప్రతి బంగారు కుటుంబ స్థితిగతులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం, మార్గదర్శుల నుంచి అవసరమయ్యే వనరుల మద్దతు తదితరాలతో ప్రతి బంగారు కుటుంబానికీ స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో తొలిదశలో గుర్తించిన సచివాలయాల పరిధిలోని 2,260 బంగారు కుటుంబాల్లో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి బంగారు కుటుంబాన్ని సందర్శించి, 18 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకోవాలని, వీటి ఆధారంగా అధికారులు నివేదికలు రూపొందించి, సమర్పించాలన్నారు. డీఎల్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. తర్వాతి దశలో తలసరి ఆదాయం (పీసీఐ), జిల్లా స్థూల రాష్ట్రీయోత్పత్తి (జీడీడీపీ), ప్రతి రంగంలోనూ స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్‌డీవో నిర్మల, తిరువూరు డీఎల్‌డీవో శ్యామల తదితరులు హాజరయ్యారు.

మనం

బుధవారం 16 - 04 - 2025

# మిత్ర హాస్పిటల్లో అందుబాటులోకి థులియం ఫైబర్ లేజర్ చికిత్సలు

- కిడ్నీల్లోని రాళ్లను తొలగించేందుకు అత్యాధునిక సాంకేతికత
- కోతలు, కుట్లు లేకుండా అత్యంత కచ్చితత్వంతో కిడ్నీల్లో రాళ్ల తొలగింపు
- పేషెంట్లు త్వరితగతిన కోలుకునే అవకాశం
- ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించడమే లక్ష్యం
- మిత్ర హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆంద్రాలజిస్ట్ డాక్టర్ సతీష్ మద్రివాడ





గాంధీనగర్ ఏప్రిల్ 15 మనం న్యూస్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న మిత్ర హాస్పిటల్ వైద్య బృందం.. తమ హాస్పిటల్లో మరో అత్యాధునిక సాంకేతిక సంపత్తిని అందుబాటులోకి తీసుకొచ్చింది. కిడ్నీల్లో రాళ్లను తొలగించేందుకు అత్యాధునిక థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యారావుపేటలో మిత్ర హాస్పిటల్లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆంద్రాలజిస్ట్ డాక్టర్ సతీష్ మద్రివాడ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ఆ క్రమంలోనే థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ అత్యాధునిక సాంకేతికత విభాగం ద్వారా మూత్రపిండాల్లోని రాళ్లను అత్యంత కచ్చితత్వంతో తొలగించవచ్చని అన్నారు. ఎటువంటి కోతలు, కుట్లు లేకుండా సూక్ష్మ పద్ధతి ద్వారా అత్యంత ప్రభావవంతంగా చికిత్స పూర్తవుతుందని, సంక్లిష్టమైన చికిత్సలను సైతం ఈ టెక్నాలజీ సరళతరం చేస్తుందని వివరించారు. చికిత్సాంతరం పేషెంట్ త్వరితగతిన కోలుకునే అవకాశం ఉంటుందని, చికిత్స చేసిన రోజు లేదా ఆ మరుసటి రోజునే పేషెంటును హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేయవచ్చని తెలిపారు. కిడ్నీ స్టోన్స్, ప్రోస్టేట్ చికిత్సల్లో గేమ్ చేంజర్ అని చెప్పదగిన టీఎఫ్ఎల్ చికిత్స ద్వారా సమీప కణజాలానికి ఎటువంటి నష్టం కలుగకుండా చికిత్సనందించవచ్చని, గట్టిగా ఉన్న పెద్దరాళ్లను సైతం ఈ చికిత్స ద్వారా సులభంగా తొలగించడం సాధ్యమవుతుందని వెల్లడించారు. మూత్ర ద్వారం సరిగా లేకపోవడం, మూత్రంలో మంట, అధిక మూత్రం, మూత్రం తెల్లగా ఉండటం, ప్రోస్టేట్ గ్రంథి ఆపరేషన్లు, స్త్రీలలో మూత్రం నియంత్రించుకోలేకపోవడం, మూత్రనాళం, మూత్రాశయంలో రాళ్లు, కిడ్నీల్లో రాళ్లు, మూత్రపిండాలు, మూత్రనాళం, మూత్రాశయం సంబంధిత క్యాన్సర్లు, బీర్జమునకు సంబంధించిన ఆపరేషన్లు, సెక్సువల్ సమస్యలు, సంతానలేమి సమస్యలు, కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యలు, కిడ్నీ వాపు సమస్యలు, చెడిపోయిన కిడ్నీ తొలగించుట, చిన్నపిల్లలో మూత్రనాళ సమస్యలకు మిత్ర హాస్పిటల్లోని యూరాలజీ విభాగంలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ సతీష్ తెలియజేశారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన థులియం ఫైబర్ లేజర్ ద్వారా అత్యంత కచ్చితత్వంతో కిడ్నీలో రాళ్లు, ప్రోస్టేట్ తదితర చికిత్సలను నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థిషియాలజిస్ట్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు









**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు.**

రావులపాలెం ఏప్రిల్ 15 మనం న్యూస్. పేదల పాలిట పెన్నిధి, పేదలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. 58 మందికి గాను 4323943/- (నలభై మూడు లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు) అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చెక్కులు మంజూరు అయిన వాటిలో 1.చిట్టూరి రామచంద్రరావు అంకంపాలెం 97458 /-, 2. పేరిచర్ల వెంకట దుర్గా ఆత్రేయపురం 37205 /-, 3. పామర్తి వి వి సత్యనారాయణ, ఆత్రేయపురం 76964 /-, 4.ఇందుకూరి వెంకట నరసమ్మ ఆత్రేయపురం 30000 /-, 5. ముదునూరి పద్మావతి ఆత్రేయపురం 30000 /-, 6. పెనుమళ్ల నాగలక్ష్మి ఆత్రేయపురం 25541 /-, 7. కల్లూరి సత్యవతి లొల్ల 45000 /-, 8. అడబాల వరలక్ష్మి లొల్ల 18732 /-, 9. కలిదిండి సత్యనారాయణ రాజు మేర్లపాలెం 40795 /-, 10. బాలం సాయిబాబు నార్కెడిమిల్లి 30000 /-, 11. మద్దూరి రాముడు ర్యాలి 46084 /-, 12. మేర్ల నాగభూషణం ర్యాలి 53065 /-, 13. తిరుమలనాధుని వీర అంజి తేజేశ్వరరావు వెలిచేరు 43700 /-, 14. పెద్దింటి వర ప్రసాద రావు దేవరపల్లి 240900 /-, 15. పట్టా దుర్గారావు దేవరపల్లి 66267 /-, 16. రాయుడు కుమారి దేవరపల్లి 25000 /-, 17. దొమ్మేటి శ్రీనివాస్ దేవరపల్లి 43018 /-, 18. మోటూరి రామ మూర్తి ఈతకోట 20227 /-, 19. బోడపాటి అనంత లక్ష్మి ఈతకోట 43920 /-, 20. మట్ట వీర వరప్రసాద్ ఈతకోట 40013 /-, 21. మోటూరి గీత సత్య సుధ ఈతకోట 41870 /-, 22. తోట గోపాల కృష్ణ గోపాలపురం 33147 /-, 23. అల్లాడి రాంబాబు కొమరాజులంక 26218 /-, 24. చోడిశెట్టి హేమంత్ వినయ్ లక్ష్మీపోలవరం 200000 /-, 25. పెదపట్టపు సూరిబాబు పొడగట్లపల్లి 178605 /-, 26. సొంగా వెంకట శైలజ రావులపాలెం 100000 /-, 27. మల్లిడి సుబ్బారెడ్డి రావులపాలెం 313646 /-, 28. అంబటి మణికంఠ సాయి రావులపాలెం 80000 /-, 29. దొడ్డిపట్ల సత్యనార్య వెదిరేశ్వరం 25000 /-, 30. రాయుడు త్రిమూర్తులు వెదిరేశ్వరం 56485 /-, 31. కుడుపూడి వినాయకరావు అవిడి 85650 /-, 32. అవిడి శ్రీను అవిడి 40786 /-, 33. అడపా పేరయ్య గొలకోటివారిపాలెం 77624 /-, 34. కందుకూరి వర్షిత ఖండ్రిగ 37983 /-, 35. బండారు మంగాదేవి కొత్తపేట 33147 /-, 36. దునబోయిన రామ వీర కార్తీక్ కొత్తపేట 20000 /-, 37. సిద్దంశెట్టి చంద్ర శేఖర్ కొత్తపేట 25300 /-, 38. వాసంశెట్టి కళావతి కొత్తపేట 41529 /-, 39. వేగిరౌతు సూర్యకళ కొత్తపేట 20000 /-, 40. %దీ ఎ ూ% బాబు కొత్తపేట 680021 /-, 41. బండారు గంగాదేవి మోడెకుర్రు 25000 /-, 42. బయ్యే గంగా భవానీ పలివెల 26218 /-, 43. పితాని జాహ్నవి పెద రాముడునుతిమెరక 20000 /-, 44. జంగా శశి భూషణం వాడపాలెం 45000 /-, 45. కాంతంశెట్టి వెంకటరమణ వానపల్లి 40376 /-, 46. కాండ్రకోట బొజ్జయ్య ఆలమూరు 150508 /-, 47. వైట్ల సాయి రజిత ఆలమూరు 120546 /-, 48. జడ్డా ప్రభాత్ బాబు (రిపోర్టర్) ఆలమూరు 35595 /-, 49. బండారు మధు ఆలమూరు 31741 /-, 50. అడబాల వెంకటేశ్వరరావు బడుగువానిలంక 25000 /-, 51. కోడూరి సత్యవతి చొప్పెల్ల 46843 /-, 52. వానపల్లి చంద్రరావు చొప్పెల్ల 56568 /-, 53. రెడ్డి విష్ణుమూర్తి గుమ్మిలేరు 60000 /-, 54. ఇల్లా రాము జొన్నాడ 36084 /-, 55. చుండ్రు దొరయ్య మోదుకూరు 62000 /-, 56. ఇల్లా పావని సత్యప్రియ మూలస్థానం 10000 /-, 57. వాసంశెట్టి నాగేశ్వరరావు పెదపళ్ల 111564 /-, 58. మాస్టర్ గిద్ద మహేష్ భీమేశ్వర షణ్ముఖ్ పెదపళ్ల 250000 /- మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. పేదలకు ఆదుకోవడంలో గాని, అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు.

# ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళ నిర్వహణకు బాలార్జునకు సత్కారం





అమలాపురం ఏప్రిల్ 15 మనం ప్రతినిధి శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కరించుకొని వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవులు సాహితీవేత్తలతో జాతీయ శతాధిక కవి సమ్మేళనాన్ని అత్యద్భుతంగా నిర్వహించినందుకుగాను కవి వ్యాఖ్యాత తెలుగు భాష ఉపాధ్యాయుడు శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలార్జున సత్యనారాయణ మాకే ను శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ సప్పా నాగేశ్వరరావులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం శ్రీ కళా గ్రాండ్ రెసిడెన్సి నందు జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో శ్రీ శ్రీ కళా వేదిక సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి పార్థసారథి అభినందన జ్ఞాపిక ప్రశంసా పత్రం అందించి దుశ్శాలలతో గజమాలతో ఘనంగా సత్కరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కవులు కళాకారులచే కవితాలాపనలు సుమధుర గానాలతో అలరింపజేసి ఆద్యాంతం సాంస్కృతిక సాహితీ సౌరభాలతో కోనసీమ కవనోత్సవం తెలుగు వైభవంతో వెల్లివిరిసింది. తెలుగు భాషా అభ్యున్నతికి తెలుగు భాషా వికాసానికి ఉపాధ్యాయుడు గానే కాకుండా కవిగా వక్తగా వ్యాఖ్యాతగా ప్రశంసాపత్రాల రచయితగా అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదికలో చేస్తున్న సేవలకు ఈ సత్కారం లభించిందని కవి బాలార్జున తెలియజేశారు.సాహితీ సేవలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున నిరంతరం ప్రతిభను ప్రోత్సహిస్తున్న సీఈవో కత్తిమండ ప్రతాప్ కు బాలార్జున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలార్జునకు పలువురు సాహితీవేత్తలు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్ స్తంభాల ఏర్పాటను పరిశీలించిన పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్



జగ్గయ్యపేట ఏప్రిల్ 15 మనం న్యూస్ స్థానిక ఐదవ వార్డు వేపల వాగు బ్రిడ్జివద్ద నిత్యం ట్రాఫిక్ రాకపోకలు ఎక్కువగా ఉండే ఈ రోడ్డులో కరెంటు వైర్లు కిందికి వేలాడి ఉండటం ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన పోల్ను ఏర్పాటు చేయడం జరిగింది. గత కొన్ని నెలలుగా కరెంటు వైర్లు త్రీఫేస్ లైన్ల కిందికి ఎల్లాడుతూ భారీ వాహనాలు వచ్చినప్పుడు రాసుకొని మంటలు ఏర్పడి ఇబ్బందికరంగా ప్రమాదకరంగా ఉందని ఐదవ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ వట్టె మనోహర్ విద్యుత్ శాఖ ఏడి కి ఫిర్యాదు చేయగా మంగళవారం విద్యుత్ సిబ్బంది నూతన పోల్ను సామాగ్రి వైర్లు ఏర్పాటు చేసి 9 మీటర్స్ హైట్ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. కావున దీర్ఘకాల సమస్యను కరెంటు ఏడి గారి సహకారంతో పూర్తి చేసినందుకు అధికారులకు వట్టెం మనోహర్ ధన్యవాదాలు తెలియ చేశారు. పట్టణంలో ప్రమాదకరంగా ఉన్నటువంటి వేలాడుతున్న కరెంట్ వైర్లను వంగిపోయి దెబ్బతిన్న స్తంభాలను మార్చాలని ఇట్టి విషయమై ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో మరియు ప్రజాదర్బార్ కార్యక్రమంలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందనీ కావున మున్సిపల్ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు పట్టణంలో ఉన్నటువంటి పగటిపూట వెలుగుతున్నటువంటి లైట్లు అరికట్టి ప్రమాదకరంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాల మరమత్తులు చేయించి పేట ప్రజలను ప్రమాదాల నుండి కాపాడగలరని ఈ సందర్భంగా వట్టెం మనోహర్ కోరారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి కందుల దుర్గేష్

**విజ్జేశ్వరం- మద్దూరులంక దగ్గర గోదావరిలో దిగి మృతిచెందిన యువకుల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ వ్యక్తిగత ఆర్థికసాయం..**

**ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున రెండు కుటుంబాలకు రూ.20వేల సాయం..**





నిడదవోలు ఏప్రిల్ 15 మనం న్యూస్ మంత్రి కందుల దుర్గేష్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు సమీపంలోని విజ్జేశ్వరం-మద్దూరులంక దగ్గర గోదావరి నదిలో ఈతకు వెళ్లి మృతి చెందిన నిడదవోలు చర్చ్ పేట, రాజమండ్రికి చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలకు తక్షణ సాయంగా తలా రూ.10వేల చొప్పున రూ.20వేల వ్యక్తిగత ఆర్థిక సాయాన్ని అందించారు. మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం కేబినెట్ సమావేశానికి హాజరైన నేపథ్యంలో తన సిబ్బంది ద్వారా సంబంధిత ఆర్థికసాయాన్ని ఆయా బాధిత కుటుంబాలకు అందజేశారు. సోమవారం గోదావరిలో దిగి గల్లంతైన యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) ఆచూకీ కోసం అధికారులను, సిబ్బందిని సమాయత్తపరిచి అహర్నిశలు శ్రమించిన మంత్రి దుర్గేష్ ఎట్టకేలకు అర్థరాత్రి యువకుల మృతదేహాలను వెలికితీయించి కుటుంబాలకు అప్పజెప్పారు. కడసారి తమ కుమారులను చూసుకునే అవకాశం కల్పించిన మంత్రి కందుల దుర్గేష్ కి కృతజ్ఞత చెబుతూనే బాధిత యువకుల తల్లిదండ్రులు కన్నీటితో తమ చిన్నారులకు తుది వీడ్కోలు పలికారు. బంగారు భవిష్యత్ ఉన్న పిల్లలను కోల్పోవడం హృదయ విదారకమైన ఘటనగా మంత్రి పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామన్న హామీ మేరకు తక్షణ సాయంగా ఆర్థిక సాయం అందించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది..

# అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ని వ్యతిరేకిస్తున్నాం



గాంధీనగర్ ఏప్రిల్ 15 మనం న్యూస్: అమరావతి విస్తరణకు సీఎం చంద్రబాబు మరల 44 వేల 670 ఎకరాలు కావాలని ప్రకటన చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని బహుజన సమాజ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు తెలిపారు. ఈ మేరకు ఆయన గాంధీనగర్ ప్రెస్క్లబ్ నందు విలేకరుల సమావేశం జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత తొలి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు అమరావతి రాజధాని కోసం 33 వేల ఎకరాలను సేకరించారని, అమరావతిలో మూడు పంటలు పండే భూమిని రైతులు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ ఐదేళ్లపాటు రైతుల గొడవలతో, తాత్కాలిక భవనాలతో చంద్రబాబు పాలన మొత్తం కాలయాపన చేశారని విమర్శించారు.మరల 2024 లో గెలిచిన తర్వాత ప్రపంచంలో రాజధానిగా అమరావతిని చూపించాలని అమరావతి విస్తరణకు మరో 40 వేల 676 ఎకరాలను కావాలనుకోవడం సమంజసం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ భూ సేకరణ ప్రారంభం అయితే అమరావతి రైతుల్లో ఆందోళన నెలకొంటుందని తెలిపారు. కేవలం రాజధాని అమరావతి కోసమే చంద్రబాబు కార్పొరేటర్లకు రియల్ ఎస్టేట్ లకు దోచి పెడుతున్నారని ఆరోపించారు.ఈ భూసేకరణ తంతు అంతా కేవలం కార్పొరేట్లకు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచి పెట్టాలనే ఉద్దేశం తప్ప మరొకటి కాదని దీనివల్ల ఆ ప్రాంతంలో ఉన్న పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలతో పాటు అగ్రకులాల్లో ఉన్న పేద రైతులు కూడా నష్టపోయేటువంటి ప్రమాదం ఉంది కాబట్టి ఈ భూసేకరణ కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాసు, ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ ఉదయ్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ శామ్యూల్ కుమార్, జనరల్ సెక్రటరీ కేవీ. రత్నం, కృష్ణా జిల్లా అధ్యక్షులు గుంటూరు నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ ఆధారిత రిమోట్ డయాగ్నస్టిక్, ట్రబుల్ షూటింగ్ టూల్‌తో కస్టమర్ సేవను మెరుగుపరుస్తున్న సామ్‌సంగ్ ఇండియా



గాంధీనగర్ ఏప్రిల్ 15 మనం న్యూస్: భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ తన హోమ్ అప్లియెన్సెస్ రిమోట్ మేనేజ్‌మెంట్ (హెచ్ఆర్ఎం) సాధనాన్ని ప్రారంభించింది. ఇది సేవా నిరీక్షణ సమయాలను గణనీయంగా తగ్గించి, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరిచే తదుపరి తరం రిమోట్ డయాగ్నసిస్, ట్రబుల్ షూటింగ్ పరిష్కారం. ఏఐ ఆధారిత రిమోట్ డయాగ్నస్టిక్స్, ట్రబుల్ షూటింగ్ శక్తిని ఉపయోగించుకోవడం ద్వారా, సామ్‌సంగ్ సాంకేతిక నిపుణులు ఇప్పుడు సమస్యలను వేగంగా పరిష్కరించగలరు. ఇంటి సందర్శనల అవసరాన్ని తగ్గించగలరు. ఈ వినూత్న సాంకేతికత వేగవంతమైన పరిష్కారాలు, తగ్గిన డౌన్‌టైమ్‌తో కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా పరిశ్రమకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. కస్టమర్ కేర్ భవిష్యత్తును పునర్నిర్వచిస్తుంది. వినియోగదారులు, వారి స్మార్ట్ గృహోపకరణాల మధ్య సంబంధాన్ని తిరిగి కొత్తగా రూపొందిస్తుంది.

# అకాల వర్షం అపార నష్టం

**గాలికి వాలిన అరటి తోటలు, వరి చేలు.**





ఆలమూరు ఏప్రిల్ 15 మనం న్యూస్. ఆలమూరు మండలంలో మంగళవారం భారీ గాలులతో కూడిన వర్షం కురియడంతో అన్నదాతలతో పాటు విద్యుత్ శాఖకు అపార నష్టం వాటిల్లింది. ముఖ్యంగా అరటి రైతులకు భారీ నష్టం వాటిల్లినట్లే చెప్పవచ్చు. ప్రస్తుతం అరటి చెట్లు ఈనిక దశలో ఉన్నాయని, భారీ గాలులు వేయడంతో అరటి చెట్లు మధ్యలో విరిగిపోయాయని రైతులు వాపోతున్నారు. అలాగే కోత దశలో ఉన్న వరి భారీ గాలులకు నేలనంట్టడంతో వరి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అలాగే విద్యుత్ శాఖకు చెందిన స్తంభాలు విరిగిపోవడంతో లంక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే పలు కొబ్బరి, తాటి చెట్లు ఇళ్లపై పడటంతో ఇళ్లకు నష్టం వాటిలినట్లు యజమానులు వెల్లడించారు. లంక గ్రామాల్లో విద్యుత్తును పునరుద్ధించేందు కు కూటమి నాయకులు విద్యుత్ శాఖకు సహకారాలు అందిస్తున్నారు. అలాగే లంక గ్రామాల్లో విస్తరిస్తున్న నర్సరీలకు భారీ వర్షం వలన అపార నష్టం వాటిలినట్లు నర్సరీ యజమానులు వెల్లడించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత

**మండలంలోని 22 మందికి రూ.17,50,909లు మంజూరు.**





మైలవరం ఏప్రిల్ 15 మనం న్యూస్:ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని 22 మందికి తాజాగా రూ.17,50,909లు మంజూరయ్యాయి. మండలంలోని పుల్లూరు, చంద్రగూడెం, అనంతవరం గ్రామాల్లో ఈ సొమ్మును శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. వీటితోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందేశ పత్రాలను కూడా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, కోలుకున్న విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న సాయంతో తమకు మరింత భరోసా కల్పించినట్లు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు కి, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ విజేతలను అభినందించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 15 మనం న్యూస్ఈ నెల 12,13,14 తేదీలలో గుడివాడ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు కృష్ణ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ ఘంటా వెంకటేశ్వరరావు మాస్టర్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం నుంచి పోటీలలో పాల్గొని విజయం సాధించిన విజేతలను జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను ఆత్మీయ సత్కారం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని సామినేని ఉదయభాను స్వగృహం నందు జరిగిన కార్యక్రమంలో విజేతలైన పట్టణానికి చెందిన ఎం తిరుపతమ్మ , షేక్ ఇబ్రహీం మరియు షేక్ అబ్దుల్ వాహబ్ లు టోర్నమెంట్ నందు 4 బంగారు, 2 వెండి, 2 ఇత్తడి పతకాలు మరియు ఒక ఓవర్ అల్ ఛాంపియన్ షిప్ సాధించి నందుకు సామినేని అభినందనలు తెలుపుతూ వారికి ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సామినేని రాము జనసేన నేతలు కాశీ కిషోర్ తదితర నేతలు పాల్గొన్నారు.

## ఆపద సమయాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరం.

**జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను**



జగ్గయ్యపేట ఏప్రిల్ 15 మనం న్యూస్ బిముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరంలా మారింది అని అత్యవసర సమయాల్లో పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను గారు అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను గారి కృషితో జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామానికి చెందిన పసుపులేటి అనురాధ %ఔ%/0 రాజేష్ కి 74,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైనది. ఈ సందర్భంగా మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని చిల్లకల్లు రోడ్డు నందు ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులైన అనురాధ కి జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు అనురాధ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు ఆవాల భవాని ప్రసాద్ ,కాశీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నా యొక్క ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పడిపోయాయి

యు కొత్తపల్లి/కాకినాడ ఏప్రిల్ 15 (మనం న్యూస్)ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ గ్రామానికి చెందిన యండమూరి భాగ్యలక్ష్మి భర్త నూకరాజు కాశి కాయల వారి సందు రంగయ్య నాయుడు వారి వీధి డోర్ నెంబర్ 30-8-27అడ్రస్ లో నేను ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్నాను ఈ మధ్యకాలంలో నా యొక్క ఆస్తిని నా వారసులకు నా అనంతరం వారి పేరు మీద రాయాలన్న ఉద్దేశంతో ది.3/4/2025 తారీఖున కాకినాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలకు వెళ్లాను. అక్కడ నా యొక్క డాక్యుమెంట్లు రిజిస్టర్ ఆఫీస్ దగ్గర చూపించగా సంబంధిత మీయొక్క వారసురలను తీసుకొని వస్తే మీ ఆస్తిని వారి పేరు మీద రిజిస్టర్ చేస్తామని చెప్పగా నేను వచ్చేటప్పుడు దారి మధ్య మార్గంలో పడిపోయాయి. సమయం సుమారు ఉదయం 12 గంటల మధ్యలో దస్తావేజు నంబర్ 3866 1995 సంవత్సరము లో రిజిస్ట్రేషన్ జరిగింది. రెండవ దస్తవేజు నంబర్ 2161 సంవత్సరం 2000 సంవత్సరం లో రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ రెండు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద పడిపోయాయి దీనికి తోడు నా వయస్సు ప్రస్తుతం 79 సంవత్సరాలు వయోభారంతో కొంతసేపు అక్కడ విచారణ చేపట్టిన ఎవరికి దొరకలేదని చెప్పడంతో పత్రిక ముఖంగా తెలియజేయాలని నా కుటుంబ సభ్యులు తెలపడంతో పత్రికలను ఆశ్రయించాను పోయిన డాక్యుమెంట్లు మీకు దొరికితే మేము ఇచ్చే ఈ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను మా యొక్క ఫోన్ నెంబర్ 8885147117 గల ఈ నెంబర్కు ఫోన్ కాకినాడ చేసి నా డాక్యుమెంట్స్ గురించి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరి ప్రార్థిస్తున్నాను.

## డస్ట్ బిన్ లు పంపిణి ప్రారంభం



కాట్రేనికోన ఏప్రిల్ 15 మనం న్యూస్ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త ను సేకరించుటకు గాను ప్రతి ఇంటికి రెండు డస్ట్ బిన్స్ చొప్పున పంపిణీ చేస్తున్నామని కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ తెలిపారు,మంగళవారం పంచాయతి పరిధిలోని వార్డుల ప్రకారం సచివాలయం సిబ్బంది చే ప్రతి ఇంటికి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేశామని కార్యదర్శి జే వి వి సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు

## సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్ఓసి పత్రాల పంపిణీ



విజయవాడ ,ఏప్రిల్ 15 (మనం ప్రతినిధి)వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకొని ఆర్థిక సమస్యల్లో ఉన్న కుంబాలకు బాసటగా (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఎల్ఓసి లు ఆపన్న హస్తంగా నిలుస్తున్నాయి. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతోభవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పలువురికి మంజూరైన ఎల్ఓసి లను మంగళవారం కూటమినేతల సమక్షంలో బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. 56వ డివిజన్ రాజరాజేశ్వరి పేటకు చెందిన షేక్ షాకిరున్నీసా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 2 లక్షల 50 వేల ఎల్ఓసి రాజరాజేశ్వరి పేట కు చెందిన షేక్ నూరున్నిసా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 4 లక్షల ఎల్ఓసి ఊర్మిళా నగర్ కు చెందిన షేక్ నాజర్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 4 లక్షల ఎల్ఓసి నాగయ్య హెూటల్ ప్రాంతానికి చెందిన నక్కా పోలమ్మ కు రూ 2 లక్షల 50 వేల ఎల్ఓసి లను అందించారు. త్వరితగతిన ఎల్ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమినేతలు కప్పగంతుల శివశర్మ, పీవీ చిన్న సుబ్బయ్య,బొడ్డు నాగలక్ష్మి, పగడాల కృష్ణ, వేంపలి గౌరీ శంకర్, దుర్బేసుల హుస్సేన్ ,ఏలూరి సాయి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ ఏజెన్సీ లో భూ సమస్యలను పరిష్కారం చేయాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ ..

గిరిజన చట్టాలను అమలు చేయాలి..

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద దర్నా..




పోలవరం ఏప్రియల్ 15(మనం న్యూస్):పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో భూ సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ఏజెన్సీలో భూ వివాదాలు పరిష్కారం చేయడంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. భూ వివాదాలు తలెత్తినప్పుడు గిరిజనేతరుల భూమి రికార్డులు టైటిల్ తనిఖీ చేయకుండా గిరిజనుల రికార్డులు తీసుకోనిరమ్మని తహసీల్దార్ చెప్పడం సరైంది కాదన్నారు. 1/70,ఎల్ టి ఆర్ గిరిజన చట్టాలు ఉన్నా రెవిన్యూ అధికారులు అమలు చేయడం లేదన్నారు. గిరిజనుల హక్కులకు రక్షణ కల్పించాల్సిన అధికారులే ఉల్లంఘిస్తున్నారన్నారు. భూ వివాదాల్లో పోలీసులు జోక్యం పెరుగుతుందని గిరిజనులనే రికార్డులు తీసుకోని రమ్మనడం ఏ చట్టం చెబుతుందని అన్నారు. ఏళ్ల తరబడి ఎల్ టి ఆర్,1/70చట్టం భూములను సాగు చేస్తున్నా రెవిన్యూ రికార్డులలో నమోదు కావడం లేదన్నారు. గిరిజనులు సాగు చేస్తున్నా భూములలో 1బి, అడగంల్ లో నమోదు చేసి హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2011సంవత్సరంలో ఇటికలకోట గిరిజనులకు కొంతమందికి పోడు భూములకు హక్కు పట్టాలు ఇచ్చినా అటవీ అధికారులు ఆ భూముల్లో సరిహద్దు పెట్టడం ఏమిటని అయన ప్రశ్నించారు. గిరిజనులకు హక్కు పట్టాలు ఉంటే సరిహద్దులు ఏ అధికారంతో వస్తున్నారని అన్నారు. అటవీ హక్కు చట్టం 2006 ప్రకారం పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 17 నుండి 25 వరకు ముట్టాయిగూడెం పోలవరం మండలాల్లో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించమని గుర్తు చేశారు. ఏజెన్సీలో రహదారులు పాడైపోయాయని, దెబ్బతిన్న రహదారుల ప్రాంతాలలో కల్వర్టులు,వంతెనలు నిర్మాణం చేపట్టాలని అన్నారు. మండలంలో కోయ నాగం పాలెంలో 2017 లో పిల్లలు లేరని బడి మూసివేశారని, ప్రస్తుతం ఉన్న పిల్లలు రెండు కిలోమీటర్ల దూరంలో నున్న మనుగోపాల వెళుతున్నారని, తక్షణమే కోయనాగంపాలెంలో పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొమ్ముగూడెం, వింజనం కోయనాగంపాలెం గ్రామాలకు స్మశానవాటిక లేదని చనిపోయిన వారి అంత్యక్రియలకు ఇబ్బంది పడుతున్నారని ఆయ గ్రామాలకు స్మశాన వాటికను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ గ్రామాలకు మంచినీరు, డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తామ బాలరాజు, బొరగం భూచంద్రరావు మడివి చలపతిరావు కొమరం పోసి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ కోర్సుల కంటే వృత్తి విద్య కోర్సుల ద్వారా వెంటనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు

- జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్
- జగ్గయ్యపేట ఒకేషనల్ కాలేజీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆత్మీయ సత్కా రం



జగ్గయ్యపేట ఏప్రిల్ 15 మనం న్యూస్ సాంప్రదాయ కోర్సుల కంటే వృత్తి విద్య కోర్సుల ద్వారా వెంటనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని లైఫ్ స్కిల్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రికార్డ్ స్థాయిలో విద్యార్థులు ఉన్నత స్థానాలను సాధించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ఎవరైతే ఎక్కువ ప్రాక్టికల్ అనుభవాన్నిపొందుతారో వారువృత్తి విద్య ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని అన్నారు. దీనినే లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళుతున్న లైఫ్ స్కిల్ ఒకేషనల్ జూనియర్ కాలేజీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ అభినందిస్తూ ఇంకా ఎన్నో రకాల అత్యున్నత కోర్సులను ఏర్పాటు చేసి జగ్గయ్యపేట నియోజకవర్గం లోనివిద్యార్థిని విద్యార్థులకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ ఆకాంక్షించారు. సీనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో పి రాణి, పి సుస్మిత, కే శైలజ ,యూ క్రాంతి తేజ ,అలానే జూనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాలలో ఈ చైతన్య ,డి త్రివేణి, యు ఉమామహేశ్వరి, ఎల్ భువనేశ్వరి ఉన్నత ఫలితాలను సాధించి జిల్లా స్థాయిలోనే ర్యాంకులను సాధించి బెస్ట్ ఒకేషనల్ కాలేజీ గా జగ్గయ్యపేటకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని కళాశాల యాజమాన్యం వారు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాజగోపాల్ చేతుల మీదుగాకళాశాల యాజమాన్యం వారు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. అద్భుత ఫలితాలు సాధించడంలో విశేష కృషి చేసిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి ప్రిన్సిపాల్ తంగేళ్ల వెంకటేశ్వరరాజు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, కళాశాల పాలక మండలి చైర్మన్ రంగాపురం నరసింహారావు గౌరవ చైర్మన్ కొత్తమాసు మల్లికార్జునరావు కళాశాల గౌరవ అధ్యక్షులు తంగెళ్ల వెంకటేశ్వరరాజు ,అధ్యక్షులు జల్లా తిరుపతిరావు కార్యదర్శి మరియు కరస్పాండెంట్ పెనుకొండ వెంకట రాజీవ్ , జాయింట్ సెక్రటరీవంగరి వెంకట లక్ష్మీనారాయణ ,పెనుకొండ వెంకట సతీష్ కళాశాల ఎగ్జిక్యూటివ్ సభ్యులు జూటూరి వెంకటేశ్వర్లు కొల్ల నాగ రమేష్ లు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

**ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించిన జేఆర్సి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్**





జగ్గయ్యపేట ఏప్రిల్ 15 మనం న్యూస్జే ఆర్ సి విద్యాసంస్థల్లో ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించి వివిధ గ్రూపుల్లో స్టేట్ మరియు పట్టణ మొదటి, రెండవ మూడవ ర్యాంకు లు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదగా కళాశాల యాజమాన్యం ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఎంత తెలివి కలవారు అయినా క్రమశిక్షణ కలిగి ఉండాలని సెల్ ఫోన్ కి బానిస అవకుండా స్ఫూర్తిని కలిగించే మహనీయుల జీవితాలను చదివి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఎమ్మెల్యే రాజగోపాల్ ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థిని టి శ్రీధృతి స్పెయిన్ లో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎక్స్పోలో రెండవ బహుమతి సాధించి ఐదువేల యూరోలు క్యాష్ ప్రైస్ సాధించిన సందర్భంగా ధృతికి ఆత్మీయ సత్కారం నిర్వహించారు. అలానే మరొకపూర్వ విద్యార్థిని కే నాగిని 20 24 లో జరిగిన సీఎంఏ పరీక్షలలో ఆల్ ఇండియా 12వ ర్యాంక్ మరియు సిఏ ఇంటర్లో ఆల్ ఇండియా 45 ర్యాంక్ సాధించిన సందర్భంగా నాగిని నీ సత్కరించారు. జే ఆర్ సి కళాశాలలో ఇంటర్ ఫలితాలలో వివిధ గ్రూపు లో రాష్ట్ర మరియు పట్టణ స్థాయిలో ఒకటి రెండు మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం వారుఆత్మీయ సత్కారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జే ఆర్ సి చైర్మన్ రంగాపురం నరసింహారావు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పెనుకొండ వెంకట రాజీవ్, పాలక మండలి సభ్యులు,జే ఆర్ సి ప్రిన్సిపాల్ అబ్బులు, వైస్ ప్రిన్సిపాల్ కేవన్ రమేష్ లైఫ్ స్కిల్ ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ టీవీ రాజు, అమ్మాని కళాశాల ప్రిన్సిపాల్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**పల్లెపండుగతో గ్రామాల్లో మౌలిక వసతులు.**



మైలవరం ఏప్రిల్ 15 మనం న్యూస్:స్థానిక మండలం పుల్లూరు గ్రామంలో రూ.58 లక్షల వ్యయంతో 1,145 మీటర్ల పొడవునా నిర్మించిన సిమెంట్ రహదారులను శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇందుకోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో ఇంకా మిగిలి ఉన్న రహదారుల అభివృద్ధి కూడా త్వరలోనే నిధులను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని, ఇందుకు కావలసిన స్థలాన్ని సేకరించాలని స్థానిక నాయకులకు సూచించారు. మనది ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 74 ఏళ్ళ వయసులో కూడా నిరంతరం కష్టపడుతూనే ఉన్నారని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో మనమందరం ఐకమత్యంగా ప్రజలకు విశేష సేవలను అందించాలన్నారు. నియోజకవర్గం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సూత్ర పాయంగా అంగీకరించిందని వెల్లడించారు. రాజధాని అమరావతి అభివృద్ధితో మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

**చంద్రగూడెంలో రూ.52లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం.**

పల్లెపండుగ కార్యక్రమం అమలుతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మండలంలోని చంద్రగూడెంలో రూ.52లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కాగా, వీటిని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రారంభించారు. ఇక్కడ 933 మీటర్ల పొడవునా సిమెంట్ రోడ్లను నిర్మించారు. నియోజకవర్గంలో వివిధ గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి రూ.27.52 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందులో స్థానిక మండల అభివృద్ధికి రూ.5 కోట్లు కేటాయించగా, తాజాగా ఆయా అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి ఘన స్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 15 లీటర్ల నాటు సారాయి స్వాధీనం



మైలవరం ఏప్రిల్ 15 మనం న్యూస్: స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ వారు రెడ్డిగూడెం, అన్నేరావుపేట తండా పరిధిలో దాడులు జరిపి నూజివీడు మండలం సిద్ధార్థనగర్ తండా కు చెందినలావూరి గోపి మరియు భరోత్ చిన్ని అనే ఇద్దరు వ్యక్తులు హీరో హెూండా ప్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్ పై 15 లీటర్ల నాటు సారాయి రవాణా చేయుచుండగా స్వాధీన పరచుకొని సదరు ఇద్దరిపై కేసు నమోదు చేయడమైనది. వారికి బెల్లం సరఫరా చేసే నూజివీడుకు చెందిన కొల్లా మల్లికార్జునరావు మరియు అతని వద్ద సారా కొనుగోలు చేసే ఏ కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండా కు చెందిన లావూరి శివ పై కేసు నమోదు చేసామని. తదుపరి చర్యల నిమిత్తం మైలవరం కోర్టు వారి ఎదుట హాజరుపరచగా మేజిస్ట్రేట్ వారు 14 రోజులు రిమాండ్ విధించారని ఎసై అన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ఎమ్ దుర్గాప్రసాద్, ఎల్. సురేంద్ర, హెచ్ సి కుమారస్వామి , కానిస్టేబుల్స్ సాయి, సర్వేశ్, చెన్నకేసవ, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కందుకూరి విశిష్ట పురస్కారంకు మానాపురం ఎంపిక



పాలకొల్లు, ఏప్రిల్ 15,మనం ప్రతినిధి:కందుకూరి విశిష్ట పురస్కారం. పాలకొల్లు కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి, రంగస్థల నటుడు మానాపురం సత్యనారాయణ జిల్లా కందుకూరు పురస్కారానికి ఎంపికైయ్యారు. ఏప్రయల్ 16 కందుకూరు వీరేశలింగం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ తుమ్మలపల్లి వారి కళా క్షేత్రంలో ఈ అవార్డును అందజేయనున్నారు. రాష్ట్రంలో ముగ్గురికి రాష్ట్ర అవార్డులు,130 మందికి జిల్లా కందుకూరు పురస్కారాలు అందజేయనున్నారు. మానాపురం సత్యనారాయణకు కందుకూరి రంగస్థలం పురస్కారం రావడం పట్ల పాలకొల్లు కళా పరిషత్ అధ్యక్షులు కేవీ కృష్ణ వర్మ, గౌరవాధ్యక్షులు మేడికొండ శ్రీనివాసరావు (చౌదరి )ఉపాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ ,విటాకుల రమణ,కార్యదర్శి జక్కంపూడి కుమార్ కోశాధికారి కొనిజేటిగుప్త, సహాయ కార్యదర్శి దాసరి నాని ,రెడ్డి వాసు కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి ,నడపన శ్రీనివాస్ ,అంగర వీరభద్ర కుమార్, కొల్లి కొండ ప్రసాద్, జి ఎస్ ఎన్ ఆర్ సి రవి అభినందనలు తెలిపారు.

మనం

బుధవారం 16 - 04 - 2025

## శ్రీ యజ్ఞ వల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభలకుహాజరైన నాగేంద్ర చౌదరి.





జగ్గంపేట/, పెదవేగి, ఏప్రిల్ 15: మనంన్యూస్. ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా, పెదవేగి మండలం ముందూరు క్షేత్రంలో గల శ్రీ యజ్ఞ వల్క్య రాజాశ్రమము 67వ వార్షికోత్సవ వేదాంత మహాసభలు ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మొదటిరోజు 15వ తేదీ మంగళవారం ఈ మహాసభలకుముఖ్యఅతిథిలుగా జగ్గంపేట నుండి భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. నాగేంద్ర చౌదరిని ఘనంగా సత్కరించిన అభినవ వివేకానంద పూజ్య స్వామీజీ డాక్టర్ కృష్ణ చరణా నంద భారతి స్వాములవారు శ్రీ యజ్ఞ ఫల్క్య రాజా ఆశ్రమ పీఠాధిపతులు, భారతీయ ధర్మ పరిషత్ జాతీయ అధ్యక్షులు, అఖిలభారత సాధు పరిషత్ ప్రధాన కార్యదర్శి, ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటించాలని గోవులను పూజించాలని హిందూ ధర్మం ఆచరించాలని దీనికోసం తన వంతు బాధ్యతగా సనాతన ధర్మ ప్రచారం నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ స్వామీజీలు మఠాధిపతులు, పీఠాధిపతులు అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది.

## మిలటరీ పేట నవబుద్ధ గ్రామాన్ని సందర్శించిన సిపిఎం పార్టీ నాయకులు



కాట్రేనికోన ఏప్రిల్ 15 మనం న్యూస్ కందికుప్ప గ్రామపంచాయతీ పరిధిలో మిలటరీ వారి పేట నవబుద్ధ గ్రామం ఆనుకుని అక్రమ ఆక్వా చెరువులు తవ్వ కాన్ని వ్యతిరేకిస్తూన్న గ్రామ ప్రజలకు మద్దతుగా సిపిఎం పార్టీ నాయకులు మంగళవారం గ్రామాన్ని సందర్శించారు.. గ్రామ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి అతి దగ్గరలో ఆక్వా చెరువును తవ్వటానికి సిద్ధం చేస్తున్నారని దీనిని గ్రామ ప్రజలందరూ ముక్తకంఠతో వ్యతిరేకిస్తున్నామని మేము పడుతున్న ఇబ్బందులు కొంతమంది స్థానిక రాజకీయ నాయకులు దృష్టి తీసుకెళ్లామని అయినా కాని వారు మమ్మల్ని ఒప్పించే విధంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి అతి దగ్గరలో ఒక ప్రక్క చెరువు సాగు చేస్తున్నారని ఇ%శీ%జన్ సౌండ్, మరో ప్రక్క ఏరి యేటర్ సౌండ్ లు, దోమల బెడద ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిపిఎం నాయకులు దృష్టి తీసుకొచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యాలు ఏమైపోయినా పర్వాలేదు అన్నట్లు గా ఆక్వా సాగుకు అనుమతులు ఇవ్వడం అధికారులకు తగదని ప్రజలు బాగోగులు చూడవలసిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉన్నదని గుర్తు చేశారు. ఇది మర్చిపోయి ఆక్వా సాగు చేసే యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహారించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు ఇప్పటికైనా పాలకులు, అధికారులు మిలిటరీ పేట ఆనుకుని ఉన్న చెరువులన్నీ రద్దు చేయాలని ప్రజల్లో ఏదైతే ఇబ్బంది ఎదుర్కొంటున్నారో ఆ ప్రాంతంలో ఆక్వా సాగును నిలిపివేయాలని ప్రజల బాగోగులు చూడాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేయవలసి వస్తుందని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు విత్తనాల రాంబాబు, విప్పర్తి మోహన్ రావు గ్రామ ప్రజలు కాశి ఆనంద్, కాశి రమేష్,తదితరులు హాజరయ్యారు

## మానవత్వంతో పని చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**మంత్రి రామానాయుడు.**

**ముఖ్యమంత్రి సహాయనిధిగా రూ 16 మంది పేదలకు రూ .17.5 లక్షలు అందజేత.**



పాలకొల్లు, ఏప్రిల్ 15,మనం ప్రతినిధి :పాలకొల్లు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 16 మంది పేదలకు వైద్య సాయంగా రూ 17 లక్షల 5వేల రూపాయలను కుటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు అందజేశారు. ఇలా ప్రతి వారం వారం లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మానవత్వంతో పేద వర్గాలకు వైద్య సాయం అందిస్తున్న కుటమి ప్రభుత్వాన్ని ప్రభుత్వంను ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు.ఈ కార్యక్రమం లో కర్నెన గవురు నాయుడు,జీవి, కోడివిజభాస్కర్,యూ కబర్ది, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, ఇంటి శ్రీరాముడు, కాపిశెట్టి సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడు సుబ్బారాయుడు మృతి

పాలకొల్లు, ఏప్రిల్ 15,మనం ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్లో 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల సుదీర్ఘ పోరాటంలో అలుపెరిగిన పోరాటం చేసి ఆ సంఘ అధ్యక్షునిగా పనిచేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఎర్రంశెట్టి సుబ్బారాయుడు(60) అకాల మరణం చెందారు. ఈయనకి భార్య ఇరువురు కుమార్తెలు కలరు, భీమవరంలో ఉద్యోగం నిర్వహించారు. ఈయన టైమ్ స్కేల్ ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహించారు. కనీసం రిటైర్ మెంట్ వయసు అయినా 62కి పెంచుతారని ఆశించినా నిరాసే ఎదురయ్యింది. ఈయన మృతికి సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, ఎడ్ల మురళీకృష్ణ మండేల ఫణి, విన్నకోట వెంకటరమణ, బోణం నాగబాబు, జి వీరాస్వామి,తదితరులు వున్నారు.



## చింతపర్రు లో చురుగ్గా సాగుతున్న శ్రీ మహా వీర్ జైన్ మందిర్ నిర్మాణం



పాలకొల్లు, ఏప్రిల్ 15, మనం ప్రతినిధి:మండలంలోని చింతపర్రు గ్రామంలో వేంచేసియున్న జైన దేవుని ఆలయం అయిన శ్రీ మహావీర్ జైన్ మందిర్ నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. ఈ ఆలయ నిర్మాణం నరసాపురంకు చెందిన మహావీర్ జైన్ సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు తెలిసింది. ఆలయ నిర్మాణాలు ఏడాదిలోపు పూర్తవుతాయని భావిస్తున్నారు. ఈ ఆలయంలో గ్రామానికి చెందిన కోటిపల్లి సూర్యనారాయణ అర్చకులుగా వ్యవహరిస్తున్నారు. చింతపర్రు గ్రామానికి చెందిన జగపతిరాజు స్థానికంగా ఆలయానికి సంబంధించి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఆలయాన్ని గతంలో బుద్ధ దేవుని ఆలయంగా పిలిచేవారు. జైనదేవుని 55 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అన్న సమారాధన నిర్వహించారు.

# కుక్కునూరు బాలుడికి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు

**సంగీతంలో ఒకేసారి 18 దేశాల విద్వాంసులతో పాల్గొన్న ఏజెన్సీ బాలుడు పలువురి ప్రముఖులు ప్రశంశలు**

కుక్కునూరు,ఏప్రిల్ 15 ( మనం న్యూస్) కొన్ని కొన్ని సంఘటనలు అనుకోకుండా జరిగిపోతాయి.కొన్ని కొన్ని సంఘటనలు ఎన్నో ఏళ్ళు తపస్సు చేసినా అలానే మిగిలిపోయిన చరిత్రలు ఉన్నాయి.గిన్నీస్ బుక్ లో పేరు అంటే అది ఊహకు అందని విషయమని ప్రయత్నాలు కూడా చేయరు కానీ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో మన ఏజెన్సీ చిన్నోడు పేరు నమోదు చేసుకోవడం పలువుర్ని ఆశ్చర్యాన్ని పురిగొల్పుతుంది.విషయానికి వొస్తే ఏలూరు జిల్లా లోని కుక్కునూరు మండలం పెదరావిగూడెం పంచాయితిలోని వెంకటాపురం గ్రామంలో శెట్టి గోపి, మేరీ గ్రేస్ దంపతుల చిన్న కుమారుడు మోక్షిత్ రిషి నిహార్ సంగీతంలో వరల్డ్ రికార్డ్ తో పాటు గిన్నిస్ బుక్ లో పేరు నమోద చేసుకోవడం జరిగింది.గత 6 నెలల వ్యవధికాలంలో అగస్టీన్ దండంగి సారథ్యంలో సంగీతం (కీ బోర్డ్



)లో మెలకువలు నేర్చుకొని వరల్డ్ గిన్నీస్ బుక్ ఆఫ్ అసోసియేషన్ వారిని సంప్రదించి వారిదగ్గర సమ్మతి పత్రం వొచ్చే అంతవరకు ఓపికతో ఉండి ఒకేసారి ప్రపంచంలో 18 దేశాల సంగీత విద్వాంసులు ఒకేసారి మ్యూజిక్ ప్లే చేసి గిన్నిస్ లో పేరు



లిఖించుకోవడం జరిగింది.ఇటువంటి అసాధ్యమైనవి సాధ్యం చేసి పలువురి ప్రశంశలు పొందుతున్న విద్యార్థి మోక్షిత్ రిషి నిహార్.

## క్రైస్తవ శాంతి ర్యాలీ - "రన్ ఫర్ జీసస్" కు పిలుపు







మైలవరం ఏప్రిల్ 15 మనం న్యూస్ :స్థానిక మెసయ్య ప్రార్థన మందిరంలో 19/ 4 / 25 న జరిగే "రన్ ఫర్ జీసస్" - క్రీస్తు కొరకు పరుగు అనే క్రైస్తవ ఆధ్యాత్మిక శాంతి ర్యాలీ కొరకు క్రైస్తవ సంఘాల ఐక్యతతో ఈ ర్యాలీ జరిపించాలని, ఇవాంజెలికల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్, ట్రెజరర్, సెక్రటరీ, మరియు ఫెలోషిప్ సీనియర్ సేవకుల కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. యేసు మరణ పునరుత్థానముల ఉద్దేశించి శాంతి సువార్త ర్యాలీ ప్రముఖ క్రైస్తవ ఛానల్ ఆరాధన ఆధ్వర్యంలో, "రన్ ఫర్ జీసస్ - క్రీస్తు కొరకు పరుగు" అనె ఈ క్రైస్తవ ర్యాలీ స్థానిక కోఆర్డినేటర్స్ గా వి. సంగీతరావు, కె. మణి బాబు, టి. తిమోతి మరియు లోకల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ కమిటీల సహకారంతో సంఘాల తో కలిసి ఈ ర్యాలీ జరిపించాలని క్రైస్తవ సీనియర్ పాస్టర్స్ పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ వివరాలు : 19/ 4/ 25 న ఉదయం 8 గంటలకు స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీ ప్రారంభమవుతుంది. కాబట్టి ఈ విషయం సదరు క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ అభిమానులు అందరూ గమనించి ఒకరికొకరు ప్రోత్సహించి, సహకరించుకొని ర్యాలీ జయప్రదం చేయాలని కోరడమైనది.

## బి పత్తిపాడులో ఆగని రేషన్ బియ్యం దందా.

**పట్టించుకోని సివిల్ సప్లై రెవిన్యూ అధికారులు**



గొల్లప్రోలు ఏప్రిల్ 15 మనం న్యూస్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కిలో రూపాయి ఉచిత రేషన్ బియ్యంపథకాన్నిప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తుంటే కాకినాడ జిల్లా పిఠాపురం రూరల్ ప్రత్తిపాడు లో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు అన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయిఅక్రమ రేషన్ బియ్యం వ్యాపారాన్ని నిరోధించాల్సిన విజిలెన్స్ సివిల్ సప్లై రెవెన్యూ పోలీస్ అధికారులు మామూల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి ఇంత జరుగుతున్న బి ప్రతిపాడుగ్రారెవెన్యూ అధికారి పంచాయతీ సెక్రెటరీలకుఅక్రమ రేషన్ బియ్యం దోపిడీ కనిపించడం లేదా అని ప్రజలు విమర్శిస్తున్నారు ఈ పిడిఎఫ్ ప్రత్తిపాడు నుండి ఒడిశా యానాం సతీష్ గడ్ ఇతర ప్రాంతాలకు రోజుకు 40 టన్నులు నుంచి 50 టన్నుల రేషన్ బియ్యాన్ని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు అన్న ప్రాథమిక సమాచారం ఇకనైనా కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ పవన్ కళ్యాణ్ అడ్డాలో నిర్వహిస్తున్న అక్రమ కిలో రూపాయి బియ్యం వ్యాపారాన్ని నిరోధించే దశగా ప్రణాళికలు అమలు పరచాలని స్థానిక ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు .

## పలువురి అభిప్రాయాల ను సేకరించిన ఎంపిపి పాలడుగు జోత్స్న




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15, మనం న్యూస్నీతి అయోగ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు గూర్చి ఈనెల 17 నుండి వ తేదీ నుండి జరిగే సమావేశంలో మండల ఎంపీపీ పాలడుగు జోత్స్న పాల్గొంటున్న సందర్భంగా ప్రజా సమస్యలపై పలువురు అధికారులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో మండల పరిధిలోని ప్రధాన సమస్యలను సామాజిక కార్యకర్తలు మరియు సర్పంచ్ ఎంపీటీసీల నుండి మరియు గ్రామీణ ప్రాంతాలలో సమస్యలను అధికారుల నుండి క్షుణ్ణంగా తెలుసుకుని ఆయా సమస్యలపై రేపు జరగబోయే 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులు గూర్చి నీతి అయోగ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో తెలియజేస్తానని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో ప్రధానంగా ఉన్నటువంటి వి టి పి ఎస్ బూడిద కాలుష్యాన్ని గూర్చి నీతి అయోగ్ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా 16వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించాలని కోరతామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు నిర్మించాల్సినటువంటి పలు కాంట్రాక్టులకు పన్నులు విధిస్తుండటంతో పన్నుల భారం ఎక్కువై కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రావడంలేదని ఈ తరుణంలో కాంట్రాక్టు టెండర్ ధరకు పనులు కూడా కలిపి చెల్లించాలని కోరుతామని తెలిపారు. అలాగే రాజా ప్రయోజనార్థం ప్రజలకు చేరాల్సిన సకల ప్రభుత్వ సౌకర్యాలపై తన దృష్టిలో ఉన్న ప్రతి అంశాన్ని నీతి అయోగ్ ప్రతినిధుల దృష్టికి చేర్చి ప్రజలకు ప్రయోజనం కల్పించే విధంగా ఈ సమావేశాన్ని ఉపయోగించుకుంటామని తెలిపారు. గతంలో ఆస్పిరేషన్ బ్లాక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఎంపికైన ఇబ్రహీంపట్నం మండల ఎంపీపీ ఇప్పుడు జరిగే నీతి అయోగ్ 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులు గూర్చి జరిగే సమావేశంలో కూడా ఎంపిక అవ్వడంతో మండల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, బండి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

## నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు

నాటక రంగ ప్రోత్సాహానికి నిదర్శనంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి, జిల్లా స్థాయిలో 107 మందికి మొత్తంగా 110 మంది ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి పురస్కారాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పురస్కారాల ప్రదానం

నాటక, సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ చైర్మన్‌గా 11 మంది సభ్యులతో ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో పురస్కారాల ఎంపిక

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ ఏప్రిల్ 15 మనం బ్యూరోఏప్రిల్ 16వ తేదీన ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటక రంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డా.ఎ.బుర్రా సాయి మాధవ్ ఛైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్మాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6 గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు, నాటకరంగ ప్రముఖులు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని వెల్లడించారు.

## అకాల వర్షం తో అన్నదాత ల్లో గుబులు





అమలాపురం ఏప్రిల్ 15 మనం ప్రతినిధి : ప్రస్తుతం ఏప్రిల్ నెల వేసవి కాలం ఇంకా మండు వేసవి మే నెల రానేలేదు కానీ వాతావరణం లో అకాల మార్పులు, వింత వాతావరణం ఏర్పడుతుంది. ఎండాకాలం అయినా కాని బంగాళాఖాతం లో ఏర్పడిన అల్ప పీడన ప్రభావం తో మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని అమలాపురం, ముమ్మిడివరం, మామిడికుదురు, రాజోలు, పాశర్లపూడి తదితర మండలాల్లో వాతావరణం లో ఆకస్మికంగా మార్పు వచ్చి ఉరుములు తో కూడిన వర్షం కురిసింది. దినితో వరి పనులు చేసుకుంటున్న అన్నదాతలు ఇబ్బందులు పడ్డారు, కొన్ని చోట్ల ఆరబెట్టిన ధాన్యం ను రైతులు భరకాలు తో కాపాడుకున్నారు. కొన్ని చోట్ల రైతులు పనల మీద ఉన్న వరి ని మోపులు కట్టి పోగుచేసుకోవడం కనిపించింది. మరి కొన్ని చోట్ల పశువుల కోసం గడ్డిని మోపులు మెషిన్ తో కట్టి దానిని పోగుచేసుకుంటూ రైతులు ఇబ్బందులు పడ్డారు. వేసవి కాలంలో కూడా వాతావరణం ఇలా ఉంటే పంటలను ఒబ్బిది చేయడం ఎలా అని ఆందోళన అన్న దాతల్లో నెలకొంది. ముందుగా నాట్లు వేసిన రైతులు పంటలను యంత్రాలు సాయం తో ఒబ్బిడి చేస్తున్నారు. ఒట్టి గట్టి కావాలి అనుకున్న వారు మనుషులు తో కోతలు పూర్తి చేస్తున్నారు. ఇప్పుడే వాతావరణం ఇలా ఉంటే రానున్న రోజుల్లో ఎలా ఉంటుందో పంటను ఎలా ఒబ్బిడి చేయాలో అని అన్నదాత లు దిగులు చెందుతున్నారు అకాల వర్షాలు దాటికి, ఈదురు గాలులు దాటికి వరి పంట నెలకోరుగుతుంది ప్రస్తుతం వరి గడ్డికి తీవ్రంగా కొరత ఉంది